

నీ కోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు..
అదే జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు
- డా.బి.ఆర్.అంబేద్కర్


# జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.
మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 51 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (18-7-2021) | పేజీలు :

janaswaramNEWS / 9642067900


## ప్రశ్నించిన రైతులపై అక్రమ కేసులా..?

**తణుకు జనసేన నాయకులు**



**తణుకు, (జనస్వరం) :** నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన ప్రెస్ మీట్ జరిగింది. ఈ కార్యక్రమంలో రామచంద్రరావు మాట్లాడుతా మొన్న జరిగిన రైతు దినోత్సవం కార్యక్రమంలో తణుకు నియోజకవర్గం ఇరగవరం మండలంలోని అర్జునుడిపాలెం గ్రామంలో తమ వద్ద కొన్న 11 ఎకరాల ధాన్యం డబ్బులు ఇవ్వవలసిందిగా విల్లూరి సుబ్బారావు అనే రైతు తణుకు నియోజకవర్గ ఎమ్మెల్యే కారుమూరి నాగేశ్వరరావు గారిని అడిగారు. ఆ రైతును పోలీసులతో గెంటించివేసిన ఎమ్మెల్యే కారుమూరి నాగేశ్వరరావు చేసిన ఘటనకు మొత్తం మండలం రైతులందరికీ క్షమాపణలు చెప్పాలని, అదే విధంగా రైతుల వారి ధాన్యం డబ్బులు తక్షణమే చెల్లించాలని కోరడమైనది.

మిగతా 2లో...

# అండగా ఉంటాం...


- 20వ తేదీన అన్ని జిల్లాల్లో ఎంప్లాయ్మెంట్ అధికారులకు వినతి పత్రాలు
- ప్రభుత్వ శాఖల్లో ఉన్న అన్ని ఖాళీలను జాబ్ క్యాలెండర్‌లో చేర్చాలి
- జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్

**మంగళగిరి, (జనస్వరం) :** లక్షల్లో ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో వైసీపీ చెప్పిన మాటలు నమ్మిన నిరుద్యోగ యువత జాబ్ క్యాలెండర్‌లో చూపించిన ఖాళీలతో మోసపోయింది. గత రెండేళ్ల నుంచి ప్రభుత్వ ఉద్యోగాల కోసం, అందుకు సంబంధించిన పోటీ పరీక్షల కోసం యువతీయువకులు ఎన్నో కష్టాలను ఓర్చుకొని సిద్ధమవుతున్నారు. సుమారు 30 లక్షల మంది ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు. ఏపీపీఎస్సీ ద్వారా 2.3 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి చివరకు జాబ్ క్యాలెండర్లో 10వేల ఉద్యోగాలను మాత్రమే చూపడం కచ్చితంగా యువతను వంచించడమే. వీరి ఆందోళనకు జనసేన పార్టీ బాసటగా నిలుస్తుంది. ఇందులో భాగంగా తొలుత ఈ నెల 20వ తేదీన అన్ని జిల్లాల్లో జనసేన నాయకులు, శ్రేణులు నిరుద్యోగ యువతను కలుపుకొని జిల్లా ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజిలకు వెళ్ళి కార్యాలయం అధికారులకు నిరుద్యోగుల తరఫున వినతి పత్రాలు అందిస్తారు. జాబ్ క్యాలెండర్‌ను ప్రభుత్వం పునఃసమీక్షించి ప్రభుత్వ శాఖల్లో ఉన్న అన్ని ఖాళీలతో తాజాగా మరో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తేనే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుంది.

**వెయ్యికిపైగా ఖాళీలు ఉంటే 36 ఉద్యోగాలా?**

తాము ఏ విధంగా మోసపోయామో నిరుద్యోగ యువతీ యువకులు ఎంతో ఆవేదన చెందుతూ తమ పరిస్థితిని నాకు వివరించారు. కన్నవారు కాయకష్టం చేసి నెలకు ఓ రూ.2 వేలు పంపిస్తే నగరాల్లో చదువుకొంటున్నామని... ఇప్పుడు మొక్కుబడిగా ఇచ్చిన జాబ్ క్యాలెండర్ వల్ల తమకు ఏ మాత్రం ప్రయోజనం ఉండదని తమ కష్టాలను వారు ఇటీవల మంగళగిరి పార్టీ కార్యాలయంలో వివరించారు.

మిగతా 2లో...



## ప్రజా సమస్యల పోరాటానికై "జనంలోకి జనసేన"



**ఒంగోలు, (జనస్వరం) :** ఒంగోలులో ప్రజా సమస్యల పోరాటనికై "జనంలోకి జనసేన" కార్యక్రమంలో భాగంగా (4వ వారం) 16వ డివిజన్‌లో బాలాజీ నగర్, బత్తులవారి కుంట ఏరియాలో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి ప్రధాన సమస్యలైన తాగునీరు, ఇళ్ళపట్టాలు లేవని ప్రజల ప్రధాన సమస్య అయిన అగ్రహారం రైల్వేగేటు అండర్ పాసి ంగ్ ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ అధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి జనసేన నాయకులతో స్థానికులు మాట్లాడుతూ 3 దశాబ్దాలుగా ఇక్కడ ప్రజలు అనేక రకాలుగా ఇబ్బం దులు పడుతున్నామని అత్యవసర సమయంలో కుడా ఈ రైల్వేగేటు తీయని పరిస్థితి ఉందన్నారు. ఈ విషయంపై అనేక సార్లు రైల్వే అధికారుల

మిగతా 2లో...



## ప్రజల కష్టాలు ఈ ప్రభుత్వానికి పట్టావా..?

**జనసేన వీర మహిళ కీర్తన**

**తిరుపతి, (జనస్వరం) :** సామాన్య ప్రజల కష్టాలు ఈ వైసీపీ ప్రభుత్వానికి పట్టావా అంటూ తిరుపతి జనసేన వీర మహిళ కీర్తన ధ్వజమెత్తారు. వివరాల్లోకి వెళ్తే చిత్తూరు జిల్లా అధ్యక్షుడిగా నియమించిన పసుపులేటి హరిప్రసాద్ అభినందన సమావేశం తిరుపతిలో జరిగింది.

మిగతా 2లో...

## ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టాలి

**కలెక్టర్‌కి వినతి పత్రాన్ని అందించిన శింగనమల జనసేన నాయకులు, వీర మహిళలు**



**శింగనమల, (జనస్వరం) :** శింగనమల నియోజకవర్గ పరిధి లోని చిత్రావతి నదిలో ఇసుక తవ్వకాల అనుమతులు ఆపాలని చిత్రావతి పరివాహన ప్రాంత పరిరక్షణ సమితి నాయకులు, జనసేన నాయకులు, వీర మహిళలు చింతకాయలమంద, మల్లాగుండ్ల గ్రామాల ప్రతినిధు లతో కలిసి కలెక్టర్ నాగలక్ష్మీ సెల్వరాజన్‌ను కోరారు. సోమవారం కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చిత్రావతి నదిలో ఇసుక తవ్వకాలు ఇష్టానుసారంగా జరుగుతున్నాయన్నారు. దీని ద్వారా భవిష్యత్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కో వాల్సి వస్తుందని పేర్కొన్నారు.

మిగతా 2లో...

(మొదటి పేజీ తరువాయి)

## అండగా ఉంటాం

గ్రూప్ 1, గ్రూప్ 2 విభాగాల్లో కేవలం 36 ఖాళీలను మాత్రమే చూపించడం అంటే నిరుద్యోగులను మోసం చేయడమే అని అర్థం అవుతుంది. కొద్ది నెలల కిందట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉద్యోగాల భర్తీపై సమీక్షిస్తే గ్రూప్ 1, గ్రూప్ 2ల్లో సుమారు వెయ్యి ఖాళీలను గుర్తించారు. జాబ్ క్యాలెండర్లో 36 మాత్రమే ఇవ్వడం ఏమిటి? ఈ 36 ఉద్యోగాలకు సుమారు 20 లక్షల మంది వరకూ పోటీ పడతారని... పోటీ పరీక్ష ఫీజుల రూపంలోనే ప్రభుత్వానికి రూ. కోట్ల ఆదాయం వస్తుందని... ఈ విధంగా తమ ఆశలను ప్రభుత్వం సొమ్ము చేసుకొంటుందని ఆవేదన చెందారు. అదే విధంగా ఉపాధ్యాయ పోస్టులు వేల కొద్దీ ఖాళీలు ఉన్నాయి. ముఖ్యమంత్రి చెప్పిన మెగా డీఎస్సీ ఏమైపోయింది? పోలీసు శాఖలో 7వేలకుపైగా ఖాళీల భర్తీ గురించి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు భరోసా కలిగించలేదు. ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే కాదు రాష్ట్రంలో ప్రైవేట్ రంగంలో కూడా ఉపాధి లభించని పరిస్థితి నెలకొంది. రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చే వాతావరణం లేదు. అలాగే ఇప్పటికే ఉన్న పరిశ్రమల విస్తరణ కూడా సాగటం లేదు. ఫలితంగా ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను మన రాష్ట్ర యువత పొందలేకపోతున్నారు. ఫలితంగా ప్రభుత్వ ఉద్యోగాలపై ఆశలు పెట్టుకొన్నవారికీ అడియాసలే మిగిలాయి. జాబ్ క్యాలెండర్ పేరుతో మోసపోయిన యువతకు జనసేన పార్టీ అండగా నిలుస్తుందని అయన అన్నారు.

## ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టాలి

ఈ తవ్వకాలు ఆపాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు కలెక్టర్ స్పందించి పూర్తిస్థాయిలో పరిశీలిస్తామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు చిత్రావతి నది ద్వారా అందే నీటితోనే సామాన్య ప్రజలు, రైతులు జీవన విధానాన్ని సాగిస్తున్నారు.

కర్నాటకలో పెద్ద భారీగా వర్షాలు వస్తే తప్ప ఈ నదిలోకి నీరు వచ్చే అవకాశం లేదని, అలాంటి నదిని స్థానిక నాయకులు ప్రభుత్వ అధికారులు, అధికార పార్టీ నాయకుల అండదండలతో నదిని అక్రమ ఇసుకలతో లూటీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ తవ్వకాల వల్ల భూగర్భజలం అంటుకొని పోయి నీరు నిల్వ ఉండటం లేదు. అలాగే నీరు సాఫీగా వెళ్ళే పరిస్థితి లేదన్నారు. కనుక ఈ ఇసుక త్రవ్వకాల నుండి చిత్రావతి నది పరివాహక ప్రాంతానికి విముక్తి కలిగించాలని కలెక్టర్ని కోరారు. కార్యక్రమంలో పసుపులేటి పద్మావతి, సాకే మురళీకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల కష్టాలు ఈ ప్రభుత్వానికి పట్టావా..?

ఈ కార్యక్రమంలో కీర్తన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పాడ్డాక సామాన్య ప్రజల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వాలంటీర్లను సేవకులుగా చెప్పి వారికిచ్చేది జీతం కాదు, గౌరవవేతనం అని చెప్పిన సాక్షాత్తు ముఖ్యమంత్రి ఇప్పుడు మాట మార్చి ఉద్యోగాల జాతర పేరిట జాబ్ క్యాలెండర్ విడుదల చేశారు. అయితే ఇందులో వాలంటీర్స్ ను కూడా ఉద్యోగాలుగా చూపడం నిరుద్యోగులను వంచించడమేనన్నారు. గ్రూప్స్ జాబ్స్‌కు కేవలం 36 పోస్ట్స్ ప్రకటించడం బాధ కల్పించిందన్నారు. నిత్యావసర సరుకుల రేట్లు ఆకాశాన్ని అంటాయని సగటు సామాన్య ప్రజలు నిత్యావసర సరుకులు కొనాలన్నా భయపడే స్థితికి తీసుకొచ్చారు. సమయానికి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వట్లేదని, ఇలాగే కొనసాగితే రాష్ట్రం అథో పాతాళానికి వెళ్తుందన్నారు. అప్పులు తెస్తే గాని రాష్ట్రాన్ని నడపలేని స్థితి ఏర్పడిందని, వైసీపీ ప్రభుత్వ అసమర్థ పాలన కనిపిస్తోందని త్వరలోనే ప్రజలు బుద్ది చెప్పే రోజులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించిన రైతులపై అక్రమ కేసులా..?

ఈ కార్యక్రమంలో జనసేన తణుకు మండలం పార్టీ ప్రెసిడెంట్ చిక్కాల వేణు, ఇరగవరం మండలం పార్టీ ప్రెసిడెంట్ ఆకేటి కాశీ నియోజకవర్గ అధికార ప్రతినిధి బెజవాడ సూరి మరియు బాధిత రైతు విల్లూరి సుబ్బారావు, అర్జునుడిపాలెం ప్రెసిడెంట్ పోతుల గంగాధర్ మరియు పార్టీ నాయకులు పంతం నానాజీ, కేశవ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలి

**పత్తికొండలో డిప్యూటీ తహసీల్దార్‌కి వినతి పత్రం ఇచ్చిన జనసేన నాయకులు**



కర్నూలు, (జనస్వరం) : జిల్లాలోని పత్తికొండలో డిప్యూటీ తహసీల్దార్‌ని కలిసి జనసేన పార్టీ నియోజకవర్గ నాయకుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ పట్టణంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఇసుక కొరత తీవ్రంగా ఉంది. ఇసుక అందుబాటులో లేకపోవడంతో వందల మంది తాపీ మేస్త్రీలు, మరియు కూలీలు, ఉపాధి లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధి లేకపోవడం వల్ల భార్య పిల్లలకు మూడు పూటల తిండి కూడా పెట్టలేని దౌర్భాగ్య స్థితిలో భవన నిర్మాణ కార్మికులు ఉన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటి వరకూ పత్తికొండలో డంపు యార్డ్ ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ కొంతమంది వైసీపీకి చెందిన కొంతమంది నాయకులు ఇసుక ట్రాక్టర్లను తీసుకువచ్చి అధిక ధరలకు అమ్ముతున్నార న్నారు. ఆయా గ్రామాల, పట్టణ, ప్రజలు జన సేన పార్టీ దృష్టికి తీసుకురావడం జరిగింది. వీళ్ళు అధిక ధరలకు ఇసుక అమ్మడం వల్ల ఇల్లు కట్టుకునే సామాన్య, మధ్య తరగతి, ప్రజ లు ఇబ్బందులు పడుతున్నారు. కానీ ప్రభు త్వం, సీఎం జగన్ మాత్రం రాష్ట్రంలో ఇసుక కొరత లేకుండా చేస్తామని చెబుతున్నారు. కానీ చర్యలు అమలు కావడం లేదన్నారు. కావున తమరు స్పందించి తక్షణమే పత్తికొండ పట్టణం లో ఇసుక డంపింగ్ యార్డును ఏర్పాటు చేసి ఇసుక కొరతను తీర్చి, అధిక ధరలకు ఇసుక అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రజలకు న్యాయం చేయగలరని కోరుచున్నామన్నారు. లేనిపక్షంలో భవన నిర్మాణ కార్మికులతో కలిసి జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు, ధర్నా చేస్తామని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సింగం శ్రీధర్, ఇస్మాయిల్, సూర్యాష, తిమ్మప్ప, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బండి శేఖర్ కుటుంబానికి న్యాయం చేయాలి

**జనసేన నాయకులు మణికంఠ**



అనంతపురం, (జనస్వరం) : గుంతకల్ పట్టణం భగత్ సింగ్ కాలనీలో నివసించు జనసేన పార్టీ కార్యకర్త బండి శేఖర్ రక్త సంబంధీకులు బీ. రాధా ప్లాటు భూబకాసురులు కబ్జా చేశారని జనసేన నాయకులు వాసగిరి మణికంఠ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ గుంతకల్ మండలం తిమ్మనచర్ల గ్రామంలో పొలం, 258–బీ సర్వే నంబర్ లో జరిగిన భూ కబ్జా పై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేసి భూ కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని మా కార్యకర్త కుటుంబానికి న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పేర్కొన్న సర్వే నంబర్ లోని ప్రభుత్వం వారు బాధితురాలు బీ.రాధాకి కేటాయించిన ప్లాట్లో కొన్ని సంవత్సరాలుగా రేకుల షెడ్డు వేసుకొని ఉన్నారు. అక్కడ జన జీవనం గడపడానికి అనుకూలంగా లేకపోవడం వలన ప్రస్తుతం పట్టణంలో బాడుగ ఇంటిలో ఉంటున్నారు. దీన్ని ఆసరాగా తీసుకుని స్థానికంగా ఉన్న భూబకాసురులు వారి రేకుల షెడ్డును ఆక్రమించుకుని లక్షల్లో విక్రయించడానికి పన్నాగం పొందారు. దానిని గమనించిన మా కార్యకర్త బండి శేఖర్ న్యాయ పోరాటం దిశగా స్థానికంగా ఉన్న నాయకులకు ఆయన మొర విన్నవించుకోగా ఎవరూ పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారు. కావున తనకు జరిగిన అన్యాయం గురించి తెలుసుకొని ఆ ప్రాంత స్థలానికి వెళ్ళి నేను గమనిస్తే ఎంతోమందికి అన్యాయం జరుగుతోందని తెలుసుకున్నాను. కలెక్టర్‌కి స్పందన కార్యక్రమంలో వారికి జరిగిన అన్యాయం గురించి వినతిపత్రం అందజేశారు. దయచేసి ఉన్నతాధికారులు రంగంలోకి దిగి సమగ్ర విచారణ జరిపించి ఒరిజినల్ పట్టా దారులకు న్యాయం చేయాలని, ఇది వారి జీవన్మరణ సమస్యగా భావించి న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**జనసేన నాయకులు కందుల దుర్గేష్**

రాజమహేంద్రవరం, (జనస్వరం) : జనసేన పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన కందుల దుర్గేష్‌ని రాజమహేంద్రవరం అర్బన్ జనసేన నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దుర్గేష్ మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేశారు. రాబోవు రాజమహేంద్రవరం అర్బన్ కార్పొరేషన్ ఎలక్షన్ లో జనసేన పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేలా ప్రతి ఒక్కరూ శ్రమించాలని పార్టీ బలోపేతానికి త్వరలోనే కొత్త కమిటీని ఏర్పాటు చేస్తానన్నారు. అలాగే ఈ పదవిని ఇచ్చిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి రాష్ట్ర నాయకులు పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌కి ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలను తెలియజేశారు. ఇప్పటి వరకు కమిటీలు వేయలేదని విమర్శించిన వారికి జనసేన పార్టీ అధ్యక్షులు కమిటీలని నియమించి వారికి చెంపపెట్టులాగా సమాధానం ఇచ్చారన్నారు. త్వరలోనే మండల, గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయిలో జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గెద్దం నాగరాజు, గుత్తుల బుల్లి, చైతన్య కుమార్, బాసరబోయిన దుర్గ ప్రసాద్, ఆటో రాజు, ఎంఎస్ఆర్ రాజు, ప్రసాద్, శ్రీను, ధర్మ రాజు, వెంకటేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పోరాటానికై "జనంలోకి జనసేన"

(మొదటి పేజీ తరువాయి)

దృష్టికి, స్థానిక ఎంపీ దృష్టికి తీసుకొని వెళ్తే వాళ్ళు ఇక్కడ రైల్వే ఫ్లైఓవర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారే కానీ, పనులు ప్రారంభించలేదని జనసేన నాయకులతో వాపోయారు. ఒంగోలు 16వ డివిజన్ ప్రజల ఓట్ల తో గెలిచిన నాయకులు ఆ డివిజన్‌లో బసచేస్తే అప్పుడు ప్రజలు పడుతున్న కష్టాలు ఆ నాయకులకి తెలుస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సమస్యను వెంటనే పరిష్కరించాలని లేదంటే జనసేన పార్టీ అధ్వర్యంలో దీనిపై ప్రత్యేక కార్యచరణ రూపొందించి జిల్లా అధ్యక్షులు ఎస్‌కే రియాజ్ నాయకత్వంలో డివిజన్ సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ పోరాటం చేస్తుం దని హామీ ఇచ్చారు. పిల్లి రాజేష్, బండారు సురేష్, ఈదుపల్లి గిరి, టం గుటూరి శ్రీను, ఫణి, శంకర్, పోకల నరేంద్ర, కిషోర్, సుధాకర్, భూపతి రమేష్, బ్రహ్మ నాయుడు, తిరుమల శెట్టి నాని, అవినాష్, మాల్యాద్రి నాయుడు, చరణ్, అనీల్, వినయ్, భరత్, వీరమహిళలు కోమలి, వాసుకి, అరుణ పాల్గొన్నారు.

# మెట్ట ప్రాంత రైలు మార్గంపై పాలకుల వివక్ష

## ఆత్మకూరు జనసేన ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్



**నెల్లూరు, (జనస్వరం) :** ఆత్మకూరు నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్, జనసైనికులతో కలసి నిర్మాణంలో ఉన్న నడికుడి - శ్రీకాళహస్తి రైలు మార్గాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో రైలు మార్గం లేని నియోజకవర్గాలు ఆత్మకూరు, ఉదయగిరి. ఇవి రెండు, జిల్లాలో అన్ని రంగాలలో అత్యంత వెనుకబడిన మెట్ట ప్రాంతాలు. ఈ మెట్ట ప్రాంత వాసుల ఐదు దశాబ్దాల కల నడికుడి - కాళహస్తి రైల్వే మార్గము. దశాబ్దాల పోరాట ఫలితంగా, 2012 సంవత్సరం ఈ రైలు మార్గానికి సాంకేతిక అనుమతి లభించినప్పటికీ, 2018 వరకు నిధులు మంజూరు చేయబడలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఒప్పందంలో భాగంగా 2018 నుండి 2021 వరకు మూడు సంవత్సరాల కాలంలో ఈ రైలు మార్గాన్ని పూర్తి చేయవలసి ఉన్నది. ఈ రైలు మార్గానికి అవసరమైన భూమిని మొత్తం రాష్ట్ర ప్రభుత్వం సేకరించి రైల్వేశాఖకు అప్పగించవలెను. అంతేకాకుండా ఈ రైలు మార్గానికి అయ్యే ఖర్చులో సగం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి. ఈ ఒప్పందంలో భాగంగా గుంటూరు జిల్లా నడికుడి నుండి ప్రకాశం జిల్లా శ్రావల్యాపురం వరకు రైలు మార్గము పూర్తయి, ప్రజా ఉపయోగంలో ఉన్నది. ఒప్పందంలో భాగంగా సేకరించవలసిన భూమిలో ఒక్క సెంటు భూమి కూడా నెల్లూరు జిల్లాలో సేకరించబడని కారణంగా, ఈ జిల్లాలో రైలు మార్గము పనులు నత్తనడకన కొనసాగుతున్నవి. దశాబ్దాలుగా దగాపడ్డ మెట్ట ప్రాంత ప్రజల పట్ల పాలకుల వివక్షకు, నిర్లక్ష్య వైఖరికి నిలువెత్తు నిదర్శనం ఇది. ఈ రైల్వే పనులు సకాలంలో జరగాలని గత సంవత్సరం ఆత్మకూరు జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆమరణ నిరాహార దీక్ష చేసిన విషయము అందరికీ విధితమే. ఆమరణ నిరాహార దీక్ష విరమింప చేసే సమయములో, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఈ రైల్వే నిర్మాణం సకాలంలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చి ఉన్నారు. తదుపరి కాలంలో ఆ హామీ బుట్టదాఖలు అయినది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల పట్ల, ఈ ప్రాంత అభివృద్ధి పట్ల తమ వివక్షను విడనాడి, ఈ రైలు మార్గానికి అవసరమైన భూమిని సేకరించి, రైల్వే శాఖకు అప్పగించ వలసినదిగా మరియు రాష్ట్ర ప్రభుత్వం తన వంతు నిధులను విడుదల చేయవలసిందిగా, జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది.లేనిపక్షంలో దగాపడ్డ మెట్ట ప్రాంత ప్రజల గొంతుకై, జనసేన పార్టీ మరో పోరాటానికి సిద్దపడుతోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు, జనసేన నాయకులు లక్ష్మీ మల్లేశ్వరరావు, దాడి భాను కిరణ్, బండి అనిల్ రాయల్, పవన్, ప్రవీణ్,మదన్, రాకేష్, పేర్నాటి ప్రవీణ్, హరిబాబు, రాకేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జవాన్ మరుప్రోలు జస్వంత్‌కు ఘన నివాళులు




**విశాఖపట్నం, (జనస్వరం) :** గురువారం జమ్మూ కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వద్ద జరిగిన ఎదురుకాల్పుల్లో మారుప్రోలు జస్వంత్ రెడ్డి మరణించిన సంగతి తెలిసిందే. గుంటూరు జిల్లాకు చెందిన దేశ సైనికుడు మారుప్రోలు జస్వంత్ రెడ్డి జిల్లాలోని బాపట్ల మండలంలోని దరివాడ కొఠపాలెం గ్రామానికి చెందిన వాడు. రాజౌరి జిల్లాలోని సుందర్‌బానీ సెక్టార్‌లో జరిగిన తిరుగుబాటు ఆపరేషన్ సందర్భంగా ఈ సంఘటనలో అమరులైనారు. ఈ సందర్భంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో జనసేన నాయకుడు ధర్మేంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు పీలా రామకృష్ణ అతిథిగా పాల్గొని మరణించిన సైనికుడికి నివాళులు అర్పించారు. సైనికుడి వీరమరణం పట్ల మౌనం పాటించి, తర్వాత వారి ప్రాణత్యాగం గురించి కొనియాడారు. ఉగ్రమూకలను ఎదురొడ్డి అశువులు బాసిన మారుప్రోలు జస్వంత్ రెడ్డి అమరహే అంటూ నినాదాలు చేస్తూ ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీకాంత్, తదితర జనసైనికులు పాల్గొని విజయవంతం చేశారు.

# జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**విశాఖపట్నం, (జనస్వరం) :** జనసేన పార్టీ ఓ కుటుంబం లాంటిది. అందులో ఏ ఒకరికి కష్టం వచ్చినా మిగిలిన కుటుంబ సభ్యులు అండగా నిలుస్తారని విశాఖ జనసేన నాయకులు గోపాలకృష్ణ అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు జనసైనికుడు నారుకుల సతీష్‌కి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి రెండు కాళ్ళు, కుడిచేయి కోల్పోయి విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూన్నారు. ఈ విషయం జనసైనికుల ద్వారా తెలుసుకున్న విశాఖ దక్షిణ నియోజకవర్గం ముఖ్య నాయకులు గోపాలకృష్ణ రూ. 5000 ఆర్థిక సాయం అందించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందని, జనసైనికులు అండగా ఉంటున్నారన్నారు. పవన్ కళ్యాణ్ సూచించిన జనసేవ కార్యక్రమం స్ఫూర్తితో సహాయం అందించానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లలకు బియ్యం, బట్టలు పంపిణీ



**కడప, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన పార్టీ సిద్దాంతాల కోసం ఏర్పాటు చేసిన జనసేన గల్ఫ్ ఎన్నారై సేవా సంస్థ మొదటి వార్షికోత్సవం జరుపుకుంది. ఈ సందర్భంగా కడప జిల్లా వీరబల్లి మండలంలో మైనారిటీ అనాథ పిల్లలకు బట్టలు, బియ్యం ప్యాకెట్లు పంపిణీ, ప్రాణాలను కాపాడే 108 సిబ్బందికి ఎన్95 మాస్కులు, గ్లౌజస్, శానిటైజర్స్ పంపిణీ చేయడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ వృత్తి రీత్యా ఇతర దేశాలలో ఉంటూ ఎన్నారై గల్ఫ్ జనసైనికులు పార్టీ కోసం ఎంతో సేవ చేస్తున్నాం న్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమేనన్నారు. పార్టీలతో, కులాలతో మతాలతో సంబంధం లేకుండా అందరికి సమన్యాయం చేసేది ఒక్క జనసేన మాత్రమే అని చెప్పారు.
కరోనా కష్టకాలంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జనసేవ కార్యక్ర మం ద్వారా ఎంతో మందికి సేవ లు చేశారమన్నారు. తదనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలను పరిష్కరించాలి

## పంచాయితీ సెక్రటరీకి వినతిపత్రం అందించిన కంచరాం గ్రామ జనసైనికులు

**శ్రీకాకుళం, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా కంచరాం గ్రామ ప్రజలందరి సమస్యల పరిష్కారం కొరకు జనసేన పార్టీ జన సైనికులు గ్రామ పంచాయతీ సెక్రటరీకి వినతి పత్రాన్ని అందించి ఆ సమస్యలను వీలయినంతగా తీర్చమని కోరారు. జనసేన నాయకులు మాట్లాడుతూ కంచరాం నుండి దోసరి గ్రామం వరకు మెయిన్‌రోడ్డు వేయాలని కోరారు. గ్రామంలో యువతకు, పెద్దలకు చదువుకోవడానికి గ్రంథాలయ భవన నిర్మాణం చేయాలని కోరారు. గ్రామంలో తాగునీరు సమస్య ఎక్కువగా ఉందన్నారు. వీలయినంతగా పరిష్కరించాలని కోరారు. మురుగు నీరు ఎక్కువ పారడం వలన దోమలు ఎక్కువ అవుతున్నాయని కాలువలు సమస్యలు తొలగించాలి. గ్రామంలో బెల్ట్‌షాపులుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళల కోసం సువిధ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయాలి. గ్రామంలో రక్తదాన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తద్వారా యువత రక్తదానం చేసేలా ప్రోత్సహించాలని కోరారు. సచివాలయ ఉద్యోగులు గ్రామానికి జవాబుదారీతనంగా వ్యవహరించాలని అన్నారు. గ్రామాభివృద్ధి కొరకు యూత్‌మీటింగ్‌లు, గ్రామసభలు నిర్వహించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు కొరకు వీలైనంత వేగంగా కృషి చేయాలని అదే విధంగా వాక్సినేషన్ సర్వే త్వరగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు. శ్రీకాకుళం జిల్లా కంచరాం గ్రామ ప్రజలందరి సమస్యల పరిష్కారం కొరకు జన సైనికులు



గ్రామ పంచాయితీ సెక్రటరీకి వినతి పత్రాన్ని అందించి ఆ సమస్యలను వీలయినంతగా తీర్చమని కోరారు. జనసేన నాయకులు మాట్లాడుతూ కంచరాం నుండి దోసరి గ్రామం వరకు మెయిన్‌రోడ్డు వేయాలని కోరారు. గ్రామంలో యువతకు, పెద్దలకు చదువుకోవడానికి గ్రంథాలయ భవన నిర్మాణం చేయాలని కోరారు. గ్రామంలో త్రాగునీరు సమస్య ఎక్కువగా ఉందన్నారు. వీలయినంతగా పరిష్కరించాలని కోరారు. మురుగు నీరు ఎక్కువ పారడం వలన దోమలు ఎక్కువ అవుతున్నాయని కాలువలు సమస్యలు తొలగించాలి. గ్రామంలో బెల్ట్‌షాపులుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళల కోసం సువిధ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయాలి. గ్రామంలో రక్తదాన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తద్వారా యువత రక్తదానం చేసేలా ప్రోత్సహించాలని కోరారు. సచివాలయ ఉద్యోగులు గ్రామానికి జవాబుదారీతనంగా వ్యవహరించాలన్నారు. గ్రామాభివృద్ధి కొరకు యూత్‌మీటింగ్‌లు, గ్రామసభలు నిర్వహించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు కొరకు వీలైనంత వేగంగా కృషి చేయాలని అదే విధంగా వాక్సినేషన్ సర్వే త్వరగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా గాలించండి

## అధికారులను ఆదేశించిన జనసేన నాయకులు



**నెల్లూరు, (జనస్వరం) :** కోవూరు నియోజకవర్గం, జొన్నవాడ గిరిజన కాలనీలో నివసించే రాగి గోపాల్ అనే గిరిజన యువకుడు జీవనా ధారం కోసం చేపల వేటకు వెళ్ళి పొరపాటున పట్టుతప్పి నదిలో గల్లంతవడం జరిగింది. 30 గంటలు గడుస్తున్నా ఇప్పటికీ మృత దేహం కోసం గాలింపు చర్యలు నామమాత్రం గానే ఉన్నాయని స్థానిక ప్రజలు జనసేన పార్టీ దృష్టికి తీసుకొచ్చారు. ఆ ప్రాంతాన్ని సందర్శించి బాధిత కుటుంబంలో మనోధైర్యం నింపి గాలింపు చర్యల్లో పాల్గొనడం జరిగింది. ఇందులో పాల్గొన్నవారు కోవూరు నియోజకవర్గ నాయకులు డాక్టర్ అజయ్ కుమార్ మరియు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# మౌళిక సదుపాయాలు లేకుండా ఇళ్ల నిర్మాణమా..?

### జనసేన నాయకులు సూర్యచంద్ర



**విశాఖపట్నం, (జనస్వరం) :** కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా పేదవాడి ఇంటి నిర్మాణం ఏ విధంగా చేస్తారని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త రాజాన వీరసూర్యచంద్ర ప్రశ్నించారు. మంగళవారం. పేదలకు ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సూర్య చంద్ర మాట్లాడుతూ నర్సీపట్నం నియోజక వర్గంలో ఉన్న నాలుగు మండలాలతో పాటు నర్సీ పట్నం మున్సిపాలిటీ పరిధిలో కూడా పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాల విషయంలో అధికారుల వేధింపులు ఎక్కువ య్యాయన్నారు. ప్రతి గ్రామంలో పేదలకు ఇచ్చినటువంటి ఇంటి స్థలాలు గ్రామానికి ఆనుకొని కాకుండా సుదూరంగా ఉన్నటువంటి కొండ పక్కన, చెరువుల పక్కన, నీటి ముంపు ప్రాంతాలలో స్థలాలు కేటాయించారన్నారు. ఈ స్థలాల విషయంలో అభ్యంతరాలు ఉన్నప్పటికీ స్థలా లు ఎవరికైతే ఇచ్చామో వారందరూ కూడా వెంటనే పనులు మొదలు పెట్టాలని అధికారులు, స్థానిక వైసిపి నాయకులు పేదలను బెదిరిస్తున్న పరిస్థితి ఉందన్నారు. మీరు వెంటనే పనులు మొదలు పెట్టకపోతే మీకు ఇచ్చిన స్థలం వేరే వారికి బదలాయించడం జరుగుతుందని బెదిరిస్తున్న పరిస్థితి ఉందన్నారు. వాస్తవంగా వారికిచ్చిన స్థలాలలో కనీస మౌలిక వసతులు కల్పించకుండా ఆ స్థలాలలో సరైన రోడ్లు వేయలేదన్నారు. సరిహద్దు రాళ్ళు వేసి స్థలాలు కేటాయించారు కానీ ఆ స్థలాలు ఇచ్చినటువంటి ప్రదేశం వద్దకు మేం స్వయంగా వెళ్లి పరిశీలిస్తే కనీ సం రోడ్డు మార్గం కూడా అధ్వానంగా ఉందని ఆవే దన వ్యక్తం చేశారు. నిర్మాణ సామాగ్రి ఆ ప్రదేశం వద్దకు ఏవిధంగా చేరుతుందని ప్రశ్నించారు. ఈ వర్షాకాల సమయంలో మరింత ఇబ్బంది అంతే కాకుండా ఎక్క డెక్కడో పేదలు ఇంటి అద్దె తక్కువ ఉన్న చోట నివాసాలు ఉంటూ ప్రభుత్వం వారు మాకు ఇచ్చిన స్థలంలో ఇల్లు కట్టుకుందామని కొద్ది మంది ఉత్సాహం చూపించినా ఆ ప్రదేశంలోకి నిర్మాణ సామాగ్రి తరలించ లేని పరిస్థితి ఉందన్నారు. ఒక్కొక్క చోట కనీసం విద్యుత్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయలేదన్నారు. ఇల్లు కట్టాలంటే నీరు అవసరం, చాలా చోట్ల బోర్లు కూడా వేయించ లేద న్నారు. కనీస సదుపాయాలు లేవు. రవాణా సౌకర్యం కూడా లేదన్నారు. ఇలాంటి పరిస్థితులలో పేదవాడికి ఇచ్చినటువంటి స్థలంలో మీరు అర్జెంటుగా ఇల్లు కట్టడం ప్రారంభించకపోతే మీకు సంబం ధించిన ఇంటి స్థలం వేరే వారికి బదలాయిస్తామని అధికారులు అనడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కలుగజేసుకుని పేదలకు ఇచ్చిన స్థలాల్లో వెంటనే రోడ్డు, విద్యుత్ సౌకర్యంతో పాటు ప్రతి స్థలంలోనూ యుద్ధ ప్రాతి పదికన బోర్లు వేయిం చిన తర్వాత పేదలకు ఇచ్చిన స్థలంలో ఇల్లు నిర్మాణం ప్రారంభించమని లబ్ధిదారులకు చెబితే బాగుంటుంది కానీ ఉన్నఫలంగా వారి ఇల్లు ఎలా నిర్మిస్తారన్నారు. వెనువెంటనే లబ్ధిదారులు ఎవరైతే ఉన్నారో పనులు ప్రారంభించిన వెంటనే బిల్లులు మంజూరు అయ్యేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకునేలా ఎమ్మెల్యే అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం గ్రామీణ అధ్య క్షుడు పూడి చక్రవర్తి, నర్సీపట్నం టౌన్ ప్రధాన కార్య దర్శి కొప్పాక కళ్యాణ్, గూడెపు తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు అండగా ఉంటాం

### రాజంపేట జనసైనికులు



**రాజంపేట, (జనస్వరం) :** రాజంపేట నియోజకవర్గ ము నందలూరు మండలం జనసైనికులు మరియు జనసేన పార్టీ కువైట్ వారి సారథ్యంలో నూతనంగా రాష్ట్ర జనసేన కార్యదర్శులుగా ఎన్నికకాబడిన రాజంపేట జనసేనపార్లమెంట్ ఇంచార్జ్ ముఖరంచాంద్‌కి, రైల్వేకోడూరు జనసేన నాయకులు శ్రీతాతంంశెట్టినాగేంద్రకి బస్టాండ్ నందు మార్గ మధ్యలో ఘనంగా వారిని సత్కరించారు. అలాగే రాజంపేట నియోజకవర్గంకే తలమానికం అయిన నందలూరు అల్విన్ ఫ్యాక్టరీని నందలూరు నిరుద్యో గుల కోరిక మేరకు సందర్శించి ఎన్నికలప్పుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ యువతకి అల్విన్ స్థానంలో ఇంకొక ఫ్యాక్టరీ ప్రారంభిస్తామని చెప్పిన మాటను గుర్తు చేయడం జరిగింది. అలాగే ఈ సమస్య గురించి ప్రభుత్వానికి అతి త్వర లో వినతి పత్రం అందిస్తామన్నారు. స్పందించని పక్షాన నందలూరు జనసైనికుల ఆధ్వర్యంలో ధర్నా కూడా చేసి నిరుద్యోగ యువతకు అం డగా ఉంటామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గురివిగారి వాసు, ఉపేంద్ర, తిప్పాయపల్లి ప్రశాంత్, సిద్ధిఖ్, మంకు వెంకటేష్, బాలు, రామకృష్ణ, మల్లి, మస్తాన్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# రైతులకి అండగా జనసేన పార్టీ

### జనసేన లీగల్ సెల్ నాయకులు అనుకుల రమేష్



**తణుకు, (జనస్వరం) :** పశ్చిమగోదావరి జిల్లా, తణుకు నియోజకవర్గం అర్జునుడిపాలెం గ్రామంలో జనసేన పార్టీ లీగల్ సెల్ నాయకులు అనుకుల రమేష్ అధ్యక్షతన అఖిలపక్షం నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కోనాల భీమారావు, తెలుగుదేశం జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కునుకు జనార్ధన్, బియస్పీ జిల్లా అధ్యక్షుడు పొట్ల సురేష్, జనసేన మహిళా నాయకురాలు కాట్నం విశాలి, కాశీఆకేటి తదితరులు మాట్లాడుతూ ధాన్యం బకాయిలు తక్షణమే చెల్లించాలని కోరిన రైతుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఎమ్మెల్యే కారుమూరి వేంకట నాగేశ్వరరావు క్షమాపణ చెప్పాలని కోరారు. అలాగే రైతులకు న్యాయం చేయాలంటూ ఇరగవరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన జనసేన పార్టీ లీగల్ సెల్ నాయకులు న్యాయవాది అనుకుల రమేష్, అర్జునుడిపాలెం ప్రెసిడెంట్ పోతుల గంగాధరం మరియు రైతులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తణుకు నియోజకవర్గం లోని మొత్తం రైతుల ధాన్యం బకాయిలు తక్షణమే చెల్లించాలని అఖిలపక్షం డిమాండ్ చేసింది. ఇరగవరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పిస్తామని తెలియజేశారు. అక్రమ కేసులు ఉపసంహరించుకోక పోతే మండల కేంద్రంలో ఉద్యమం ఉధృతంగా సాగుతుందని అఖిలపక్ష నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కావూరి మాధవ రాయుడు, శ్రీను, సత్తి ఎర్ర కృష్ణారెడ్డి, ఓసూరి సుబ్బారావు, ఆరేటి కృష్ణ, చిట్టాల నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

### పారిశుధ్య కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ



**సర్వేపల్లి, (జనస్వరం) :** పొదలకూరు మండలం నందు జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ బాబు ఆధ్వర్యంలో కరోనా కష్టకాలంలో ప్రజలను కాపాడాలి అనే ఉద్దేశంతో కుటుంబాలను కూడా పక్కనపెట్టి కష్టపడుతున్న డాక్టర్లు, పోలీస్ వ్యవస్థ, పారిశుధ్య కార్మికులు అందరికీ చేతులు జోడించి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. అదేవిధంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు తమ వంతుగా గ్లౌజులు, మాస్కులు, శానిటైజర్, కూరగాయలను అందజేయడం జరిగింది. ప్రభుత్వం కూడా పారిశుధ్య కార్మికులకు సకాలంలో జీతాలు అందించాలని జనసేన తరపున కోరారు. మండల నాయకులు సాయి, ప్రవీణ్, సందీప్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ డ్రైనేజీ కాలువకు మరమ్మతులు చేయాలి

### అధికారులకు జనసేన నాయకుల వినతి



ఆచంట, (జనస్వరం) : పశ్చిమ గోదావరి జిల్లా, ఆచంట నియోజకవర్గం అయిన ఓగిడి, అయినపర్రు, చెరుకువాడ, సత్యవరం, పెనుగొండ, జలచెరువు మరియు కాకిలేరు మీదుగా పెనుగొండ మైనర్ డ్రైనేజీ మురుగు కాలువ సుమారుగా 5 కిలోమీటర్ల డ్రైనేజీ ఉంది. దీనివల్ల ఓగిడి అయినపర్రు 300 ఎకరాల భూమి మొత్తం, సుమారుగా 800 ఎకరాల్లో పంట పొలాలు ఈ డ్రైనేజీ వల్ల పంటల మునిగిపోవటం రైతాంగం నష్టపోవడం జరుగుతుంది. యూటీ సైఫాండ్ తనే లు 1876 బ్రిటీష్ వారి కాలంలో కట్టినది అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా మరమ్మత్తులు గానీ దాన్ని, బాగుచేయక పోవడం వల్ల రైతాంగం చాలా నష్టపోతుందని స్థానిక రైతులు, జనసేన నాయకులు అన్నారు. గతంలో కూడా రైతాంగం అంతా కూడా ఏలూరు జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించారు. అయినా కూడా కూడా ఇప్పటికీ కూడా ఈ డ్రైనేజీ ని బాగు చేయలేని పరిస్థితి ఏర్పడింది. దీని వల్ల రైతాంగం చాలా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని తక్షణమే ప్రభుత్వం దీనిపై చర్య తీసుకుని రైతాంగాన్ని అందరిని ఆదుకోవాలని కోరుకుంటున్నామని ఆ ప్రాంతాన్ని పరిశీలించిన స్థానిక జనసేన నాయకులు కోరారు. అలాగే యూటీ డ్రైనేజీ తనేలు 1876 సంవత్సరం బ్రిటిష్ కాలం నాటిది దీని ఎత్తు పెంచి కాల్వ మొత్తం క్రేన్ తో తవ్వించి మురుగు నీరు లేకుండా వెళ్లి అలా చేయాలని రైతాంగం కోరుతోందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా తవ్వినా దాని ఉపయోగం లేని పరిస్థితి దయచేసి ప్రభుత్వం వారందరూ కూడా దీన్ని దృష్టి తీసుకోవాలని కోరుకుంటూ రైతులు ఈ కార్యక్రమంలో కట్ట బుల్లయ్య, కానూరి సత్యనారాయణ, కానూరి రవికుమార్, గంట అప్పారావు, కడలి సూర్యనారాయణ, దొంగ శ్రీను, దొంగ వెంకటేశ్వరరావు, దొంగ మారియా, బండి సాయిబాబా, నీలం రాజారావు, సత్తి శ్రీ రామ్ రెడ్డి, దొండ సూర్యనారాయణ, ఏసుబాబు, గుత్తుల శంకరం, గుత్తుల నరసింహ మూర్తి, పెచ్చెట్టి నాగేశ్వరరావు, దాసరి రాముడు, దొండ చిన్న కాపు తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

### జనసైనికుడి కుటుంబానికి భారీ ఆర్థిక సాయం

**విశాఖపట్నం, (జనస్వరం) :** ఇటీవల అడవిల అగ్రహారం గ్రామంలో కరోనా బారిన పడి చనిపోయిన పడాల దర్శాలు కుటుంబానికి మాడుగుల నియోజకవర్గం జనసైనికులు సహకారంతో రూ.25000 లతో పాటు నెల రోజులకు సరిపడా నిత్యవసర వస్తువులు జనసైనికుల సమక్షంలో అందించారు. అంతేకాక ముందు ముందు బాధిత కుటుంబానికి ఏ ఆపద వచ్చినా తాముంతా అండగా ఉంటామని జనసైనికులు తెలియ చేశారు. మాడుగుల నియోజవర్గంలో నియోజకవర్గ ఇంచార్జి లేనప్పటికీ జన సైనికులకు ఏ ఆపద వచ్చినా తోటి జనసైనికులు అందరూ ముందుకు వచ్చి వాళ్ల కుటుంబానికి అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు.

# ఆస్తిపన్ను నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**ఎమ్మిగనూరు జనసేన నాయకులు**

**రాహుల్ సాగర్**



**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన ఆస్తిపన్ను నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి అని కోరుతూ ఎమ్మిగనూరు స్థానిక పురపాలక కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్ మాట్లాడుతూ కరోనా లాంటి కష్టకాలంలో ఉపాధి లేక వ్యాపారం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న సమయంలో ఆస్తి పెంపు నిర్ణయం ఏమాత్రం అభివృద్ధి తక్కువ, ఆర్భాటం ఎక్కువ. ఉన్న నిధులను పొదుపుగా వాడుకోవాలి లేదంటే ప్రభుత్వం నుండి నిధులు తెచ్చుకోవాలి. యూజర్ చార్జీలు వసూలు చేయటం మున్సిపల్ చట్టానికి విరుద్ధమని మీకు తెలియదా? అని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో చెత్తపై యూజర్ చార్జీలు ప్రతిపాదనను ఆమోదించడం సిగ్గుచేటు అని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా నివాసం ఉండే పెదన పట్టణంలో యూజర్ చార్జీలు ప్రజలకు అదనపు భారం అవుతాయి.

కరోనా వల్ల ఉపాధి కోల్పోయిన బడుగు జీవులపై ఇలాంటి పనులు విధించ డాన్ని జనసేన పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అంతేకాకుండా ఆస్తి పనులను రిజిస్ట్రేషన్ విలువ ఆధారంగా 0.15 శాతం గృహాలకు, 0.30 శాతం వాణిజ్య సముదాయాలకు పెంచుతామని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం పట్టణ ప్రజలకు మరింత భారం మారనున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో, రవిప్రకాష్, రషీద్, వెంకటేష్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు వేతనం ఇవ్వకపోవటం సరికాదు



**జనసేన నాయకులు రాజన్న వీర సూర్య చంద్ర**

నర్సీపట్నం, (జనస్వరం) : నర్సీపట్నంలో ఉపాధి హామీ పథకం చేసుకున్నటువంటి కూలీలు అందరూ జనసేన నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. గడిచిన పది వారాలుగా నర్సీపట్నం నియోజకవర్గంలో ఉన్నటువంటి ఉపాధి హామీ కూలీలు మేం పని చేస్తున్న తాలూకా డబ్బులు అందడం లేదని ప్రత్యక్షంగా మీరే వచ్చి మేం పని చేస్తున్నటువంటి చెరువుల వద్దకు వచ్చి మా సమస్య ఉన్నతాధికారుల వద్దకు తీసుకు వెళ్ళండి అని ఆవేదన వ్యక్తపరిచారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లి అక్కడ చెరువులో పని చేస్తున్నటువంటి ఉపాధి హామీ కూలీలను విచారించగా దాదాపుగా ముక్తకంఠంతో అందరూ ఒకటే సమాధానం చెబుతున్నారు. గడిచిన 10 వారాలుగా పని చేస్తున్నా కానీ మా కూలీ తాలూకా డబ్బులు జమ కాలేదంటూ ఆవేదన వెలిబుచ్చారు. కరోనా కష్టకాలంలో డబ్బులు చెల్లించకపోతే పేదల కడుపు ఏ విధంగా నింపుకుంటారు. ఆయా గ్రామాల్లో ఉన్నటువంటి విఆర్‌పిలను మా డబ్బులు పడలేదు అని అడిగితే వస్తాయని చెబుతున్నారే గాని, ఏ రోజు వస్తాయని సమాధానం చెప్పట్లేదన్నారు. కొంతమంది విఆర్‌పిలు మరియు టెక్నికల్ అసిస్టెంట్లు వద్ద ప్రస్తావించిన వారు సమాధానం దాటవేసిన పరిస్థితి తక్షణమే స్పందించి ఏపీఓ, డ్వామా పిడి ఈ సమస్యను పరిష్కరించకపోతే ఉపాధి హామీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున జనసేన పార్టీ తరపున ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు. ఉపాధి హామీ తాలూకా పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టిన అటువంటి ఉన్నతాధికారులు సంబంధిత విషయంపై చర్యలు తీసుకోవాల్సిందిగా జనసేన తరపున విజ్ఞాపన చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నర్సీపట్నం గ్రామీణ అధ్యక్షుడు వీఓఓడీఐ చక్రవర్తి. సూరవరపు శ్రీను, లంక వీర పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

# పాపిశెట్టి తేజస్వినికి న్యాయం చేయాలి

**కలెక్టరును కలిసిన ఒంగోలు జనసేన నాయకులు**



**ఒంగోలు, (జనస్వరం) :** ప్రకాశం జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసినా జనసేన నాయకులు. గత విద్యాసం వత్సరం ఒంగోలు క్యూఐఎస్ కళాశాలలో ఫీజు రీయంబెర్స్ మెంట్ అందక ఆత్మహత్య చేసుకున్న పాపిశెట్టి తేజస్విని కుటుంబానికి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తేజస్విని సోదరీ శ్రావణికి విద్యార్హతకు తగిన ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని జనసేన పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్, జనసేన కార్పొరేటర్ మలగా రమేష్, గిద్దలూరు ఇంచార్జి బెల్లకొండ సాయిబాబు, కందుకూరు ఇంచార్జి పులి మల్లికార్జున్, జనసేన నాయకులు చీకటి వంశీదీప్, కనపర్తి మనోజ్, చిట్టెం ప్రసాద్ కలిసి కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ సమయానికి విద్యార్థులకు ఫీజు రీయంబెర్స్ మెంట్ అందించకపోవడంతో పేద విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. కాలేజ్ యాజమాన్యం పెట్టే మానసిక ఒత్తిడికి విద్యార్థులు మరింత మానసిక దీనావస్థితికి వెళ్ళి ఆత్మహత్యా ప్రయత్నం చేస్తున్నారు. కావున ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు సకాలంలో ఫీజు రీయంబెర్స్ మెంట్ అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# సమస్యలను పరిష్కరించండి

**కమిషనర్‌ను కలిసిన జనసేన నాయకులు**



**రాజాం. (జనస్వరం) :** స్థానిక పట్టణంలోని రోడ్డు, బస్ స్టాండ్, పలు సమస్యల పరిష్కారం కోసం స్థానిక జనసేన నాయకులు ఆధ్వర్యంలో రాజాం మున్సిపాలిటీ నగర కమిషనర్ ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ రాజాం నుంచి డోలపేట వెళ్ళే రోడ్డు మార్గం చాలా అధ్వాన్నంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా బస్టాండ్ రోడ్డు గుంతలమయంగా ఉందని, చాలా సార్లు అధికారులకు వినతి పత్రం అందించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. వీలయినంత త్వరలో ఆ రోడ్డు మార్గానికి రోడ్డు వేయాలని కోరారు. అలాగే బొబ్బిలి సెంటర్ నుండి అమ్మవారి గుడి వరకూ రోడ్డు మరింత అధ్వాన్నంగా ఉందని, వర్షం వస్తే ఆ ప్రాంతం గూండా వెళ్లాలంటే నరకయాతన అనుభవించాల్సి వస్తోందని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# హరిప్రసాద్ దృష్టికి కుప్పంలోని ప్రధాన సమస్యలు

**కుప్పం, (జనస్వరం) :** ఇటీవల జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా డా. పసుపులేటి హరిప్రసాద్‌ని నియమించిన సంగతి తెలిసిందే. కుప్పం జనసేన నాయకులు డాక్టర్.ముదినేని వెంకట రమణ, రామకుప్పం మండలం జనసేన నాయకులు పసుపులేటి హరిప్రసాద్‌ని సత్కరిస్తూ వారి దృష్టికి నియోజకవర్గ ప్రధాన సమస్యలను తీసుకెళ్లారు. జనసేన నాయకులు మాట్లాడుతూ (హంద్రీనీవా) సుజ ల స్రవంతి కాలువ ఇంకా కుప్పం నియోజకవర్గానికి నీటిని ఇవ్వ లేదు. గత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పనులు కొంత వరకు చేసిన పుంగనూరు వరకు నీటిని వాళ్ళు కల్పించడం జరిగిందని చెప్పారు. కానీ మా కుప్పంకు నీటి ని వాళ్ళు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి ప్రతిపక్షం లో ఉన్నప్పుడు జగన్ మోహన్ రెడ్డి కుప్పంలో పర్యటన చేసి ఎన్నికల హామీల్లో కుప్పంలో ఉన్న హంద్రీనీవా నీటి కాలువని




పూర్తి చేస్తానని చెప్పారు. కానీ ఇప్పటి వరకు దాని పనులు గురించి ఆలోచన కూడా చేయలేదు. కుప్పం పాలరు ప్రాజెక్టును గత ముఖ్యమంత్రి దివంగత వైఎస్. రాజశేఖర్ రెడ్డి పాలరు ప్రాజెక్టును శంకుస్థాపన చేశారు. అది ఇప్ప టికి పనులు జరగలేదు. దాని తరువాత వచ్చిన గత ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కుప్పం, గుడుపల్లి ఈ రెండు మండలాలలో జరుగుతున్న రాళ్ల మైనింగ్ ఎక్కువగా జరుగు తుందని, ఎలాంటి అనుమతి లేకుడా అక్రమంగా క్వారీ పనులు జరుగుతుందన్నారు. అధికార పార్టీ అండతో పనులు జరుగుతు న్నాయన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎక్కువ అవినీతి అక్రమాలలు పనులు జరుగుతు న్నాయన్నారు. పనులు చేయ కుండానే బిల్లులు పెట్టి అక్రమం గా తింటున్నారు. అలాగే ప్రజల తో చేయకుండా యంత్రాలలో పనులు చేస్తున్నారు. వాటి గురి ంచి అడిగితే వారిపై దాడులు కేసు లు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వివరించారు. పసుపు లేటి హరిప్రసాద్ స్పందిస్తూ త్వరలోనే వీటిపై నియోజకవర్గం లో ఒక కార్యాచారణ రూపొం దించి సమస్యలపై పోరాడుదామ ని ఉత్సాహాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయ కులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : తోలేటి శిరీష

**పిఠాపురం, (జనస్వరం) :** మల్లాం గ్రామంలో నిర్వహించిన జనసైనికుల జాబితాను తయారు చేసే ప్రక్రియ మరియు ఆత్మీయ సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం అధ్యక్షురాలు తోలేటి శిరీష జనసైనికులకు నాయకులకు ముఖ్య సూచనలు ఇచ్చి పార్టీని అందరం కలిసి బలోపేతం చేయాలని అన్నారు. మన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నియమించిన ఇంచార్జ్ మాకినీడి శేషు కుమారి అడుగుజాడల్లో మనందరం నడవాలని 2024లో మన జెండా విజయకేతనం ఎగురవేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో సుమారుగా ఒక 40 మంది వరకూ గ్రామ పెద్దలు మరియు 25 మందికి పైగా జనసైనికులు పాల్గొని తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. అందరూ కలిసికట్టుగా జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో ముఖ్య పాత్ర వహించిన మల్లాం జనసైనికులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అడపా శివరామకృష్ణ, ఎంపీటీసీ అభ్యర్థి రాసాం శెట్టి కన్యక రావు, పాటి రాంబాబు, కమిటీ సభ్యులు అయిన యాండపు శ్రీనివాస్, కంద సోమరాజు, సూరిబాబు, గంజి గోవిందరావు, కొండపల్లి శివ, బుర్రా విజయ్, కొనమచిలీ దుర్గాప్రసాద్, కొత్తం గణపతి, కళ్యాణ్, భూపతి, శ్రీధర్, బుర్రా మణికంఠ, ఉదయ్, సునీల్, అమోష్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని హరించేలా వైసీపీ పాలన

### జనసేన నాయకులు కొటికలపూడి గోవిందరావు

భీమవారం, (జనస్వరం) : ప్రజాస్వామ్యాన్ని హరించేలా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ పాలన సాగుతోందని పశ్చిమ గోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు విమర్శించారు. భీమవరంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాలు, మోసపూరిత వ్యవహారాలు, దౌర్జన్యాలను అరికట్టేందుకు జన సైనికులు నిరంతరం పోరాడతారన్నారు. ప్రచార ఆర్భాటం తప్ప రాష్ట్రంలో అభివృద్ధి కనిపించడం లేదని పేర్కొన్నారు. ధాన్యానికి సంబంధించిన బకాయిలు ఇప్పటికీ విడుదల చేయకపోతే రైతులు సాగు ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఇదే అంశంపై తణుకు ఎమ్మెల్యే కారుమూరి నాగేశ్వరరావును ప్రశ్నించిన రైతుపై కేసు నమోదు చేయడం ఎంత వరకు సబబన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై మిత్రపక్షం బీజేపీతో కలిసి ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ హామీలు ఇవ్వడమే తప్ప వాటిని అమలు చేయడం లేదని గోవిందరావు ఆరోపించారు.



**భీమవరం నుంచే పవన్ పోటీ..**

పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు వేగేశ్న కనకరాజు సూరి మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌ను మరోసారి భీమవరం నుంచే పోటీ చేయిస్తామని చెప్పారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా జనసైనికులు సమష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారేపల్లి శాంతిప్రియ, నాయకులు గుండా రామకృష్ణ, బండి రమేష్‌నాయుడు, మాగాపు ప్రసాద్, వానపల్లి సూరి బాబు, కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన అక్రమాణ, చర్యలు తీసుకోండి

### అధికారులకి విన్నవించిన సర్వేపల్లి జనసేన నాయకులు



**నెల్లూరు, (జనస్వరం) :** సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం మండ లం సర్వే పల్లి పంచాయతీ పరిధిలోని లింగంగుంట గిరిజన కాలనీ గిరిజన కాలనీ ఏర్పడి యాభై సంవత్సరాలు అయింది. అయితే ఈ గిరిజన కుటుంబాలలో ఎవరైనా కాలం చెల్లితే పక్కనే ఉన్న స్థలంలో స్మశాన వాటిక వాడుకునేవారు అయితే ఆ స్మశానవాటిక అనుకొని పొలాలు ఉండటంతో కొందరు రైతులు ఆ స్మశానాన్ని ప్రతి సంవత్సరం కొం చం కొంచం పొలాల్లో ఆక్రమించుకోవడం జరిగింది. ఇప్పుడు వాళ్ళకి స్మశానం లేకపోవడం అదేవిధంగా చెరువు కట్ట అంచున ఎక్కడ దొరికితే అక్కడ దహన సంస్కారాలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాబట్టి మండల తహశీల్దార్ గారికీ జనసేన పార్టీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. తక్షణమే గిరిజనుల సమస్యని త్వరితగతిన పరిష్కరించాలని అలా జరగని పక్షంలో గిరిజనులు పక్షాన నిలబడి జనసేన పార్టీ నిరసన దీక్ష చేసేందుకు కూడా మేము సిద్ధమే అని తెలియజేశారు. స్థానిక నాయకులు పినిశెట్టి మల్లికార్జున్, కాకి శివ కుమార్, సుధాకర్, బాబు, సుబ్రమణ్యం, కోటేశ్వరరావు, ప్రసాదు, వెంకట రమణయ తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల పెంపుపై నిరసన



### మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం ఇచ్చిన జనసేన నాయకులు

**శ్రీకాళహస్తి, (జనస్వరం) :** రాష్ట్రంలో ఇటీవల ఇంటి పన్నులు, చెత్త పన్ను పెంచుతూ జీవో 195, 196, 198 ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఇంటి పన్నులు మరియు చెత్త డ్రైనేజీ పన్నులు పెంచడంపై నిరసన వ్యక్తం చేస్తూ శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం ఇచ్చిన జనసేన నాయకులు. ఈ సందర్భంగా జనసేన నాయకులు జయ ప్రకాష్ మాట్లాడుతూ కరోనా కారణంగా ఆర్థికంగా చితికిపోయిన ప్రజలపై ఇలాంటి చెత్త పన్నులు, ఇంటి పన్నులు, డ్రైనేజీపై యూజర్ చార్జీలు మోపడం చాలా దారుణమన్నారు. పథకాల రూపంలో ప్రజలకు ఓ చేత్తో ఇస్తూ మరోచేత్తో పన్నుల రూపంలో ఇలా లాక్కోవడం భావ్యం కాదు. శ్రీకాళహస్తిలో కొత్తగా పెంచిన పన్నులను గూర్చి ప్రజలకు అవగాహన కల్పించి ప్రజాభిప్రాయసేకరణ జరపిన తరువాతే కొత్త పన్ను విధానంపై ముందుకెళ్ళాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు. ప్రజలు కరోనా కష్టాల్లో ఉన్నందున గత సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం రద్దు చేసిన విధంగా మన రాష్ట్రంలోనూ 2021-22 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను రద్దు చేయాలని, వైద్య సౌకర్యాలను మెరుగుపరిచి ప్రజలను కరోనా బారి నుండి కాపాడాలని ఆస్తి ఆధారిత ఇంటి పన్ను విధించే చట్టం సవరణ జీ.వో. 198 రద్దు చేయాలని చెత్త సేకరణపై యూజర్ చార్జి పూర్తిగా నిలిపివేయాలని మంచినీరు/డ్రైనేజీ ఛార్జీలు పెంచే జిఓ 196, 195 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొట్టే సాయి, జయ ప్రకాష్, కుమార్, మహేష్, చిరంజీవి, ఢిల్లీ బాబు, మహిళా నాయకులు సునీత పాల్గొన్నారు.

## అవయవదానం చేసిన జనసైనికుడు..



**యలమంచలి, (జనస్వరం) :** యలమంచిలి నియోజకవర్గం అచ్యుతా పురం మండలంలోని పెదపాడు గ్రామానికి చెందిన జనసైనికుడు చనిపోయి కూడా నలుగురికి అవయవ దానం చేసిన జనసైనికుడు.. అన్ని దానాల్లో కెల్లా అవయవ దానం గొప్పది.. ఇది మాటలతో సరిపెట్ట కుండా చేతల్లో చూపించాడు.. జనసైనికుడు కట్టమూరి వాసు వెళ్లినట్ల యితే అచ్యుతాపురం మండలంలో గల పెదపాడు గ్రామానికి చెందిన కట్టమూరి వాసు(21)గత ఐదు రోజుల క్రితం ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ట్రాక్టర్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. చికిత్స నిమిత్తం కిమ్స్ ఐకాన్ ఆస్పత్రికి తరలించగా బ్రెయిన్ డెడ్‌కు గురయ్యాడని డాక్టర్లు తెలిపారు. చికిత్స సమయంలో తను తిరిగి మామూలు మనిషి అయ్యే పరిస్థితి లేదని తెలుసుకున్న వాసు.. ఇతరులకు పునర్జన్మ ప్రసాదించాలని నిర్ణయించాడు. తను చనిపోయిన తర్వాత అవయవాలు వేరొకరికి దానం చేయాలని అతని తల్లిదండ్రులకు చెప్పాడు.. ఇంతలో వాసు విశాఖపట్నం కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. దీంతో అతని తల్లిదండ్రులు అవయవాలు దానం చేసేందుకు ముందుకు వచ్చారు. వారి అనుమతితో పోర్టుమార్టం నిర్వహించి శరీరం లోని కీలక అవయవాలను వైద్యులు సేకరించారు. జనసేన పార్టీ ఉత్తరా ంధ్ర ఇంచార్జ్, యలమంచిలినియోజకవర్గ ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్ వారి సూచన మేరకు భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ డా. సం దీప్ పంచకర్ల, సన్యాసి నాయుడు కట్టమూరి వాసు కుటుంబ సభ్యులను కలిసి వారికి ధైర్యం చెప్పి అంతిమయాత్రలో పాల్గొని, వీరితో పాటు పెద్ద ఎత్తున జనసైనికులు పాల్గొని, ఘనంగా నివాళులు అర్పించడం జరి గింది. ఇదిలా ఉండగా వాసు భౌతికంగా తమ మధ్య లేకపోయినా తమ మదిలో శాశ్వతంగా నిలిచిపోయాడని స్నేహితులు వెల్లడించారు.

## మెట్ట ప్రాంత రైలు మార్గంపై పాలకుల వివక్ష

### ఆత్మకూరు జనసేన ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్

**నెల్లూరు, (జనస్వరం) :** ఆత్మకూరు నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్, జనసైనికులతో కలసి నిర్మాణంలో ఉన్న నడికుడి – శ్రీకాళహస్తి రైలు మార్గాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో రైలు మార్గం లేని నియోజకవర్గాలు ఆత్మకూరు, ఉదయగిరి. ఇవి రెండు, జిల్లాలో అన్ని రంగాలలో అత్యంత వెనుకబడిన మెట్ట ప్రాంతాలు. ఈ మెట్ట ప్రాంత వాసుల ఐదు దశాబ్దాల కల నడికుడి – కాళహస్తి రైల్వే మార్గము. దశాబ్దాల పోరాట ఫలితంగా, 2012 సంవత్సరం ఈ రైలు మార్గానికి సాంకేతిక అనుమతి లభించినప్పటికీ, 2018 వరకు నిధులు మంజూరు చేయబడలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఒప్పందంలో భాగంగా 2018 నుండి 2021 వరకు మూడు సంవత్సరాల కాలంలో ఈ రైలు మార్గాన్ని పూర్తి చేయవలసి ఉన్నది. ఈ రైలు మార్గానికి అవసరమైన భూమిని మొత్తం రాష్ట్ర ప్రభుత్వం సేకరించి రైల్వేశాఖకు అప్పగించవలెను. అంతేకాకుండా ఈ రైలు మార్గానికి అయ్యే ఖర్చులో సగం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి. ఈ ఒప్పందంలో భాగంగా గుంటూరు జిల్లా నడికుడి నుండి ప్రకాశం జిల్లా శ్రావల్యాపురం వరకు రైలు మార్గము పూర్తయి, ప్రజా ఉపయోగంలో ఉన్నది. ఒప్పందంలో భాగంగా సేకరించవలసిన భూమిలో ఒక్క సెంటు భూమి కూడా నెల్లూరు జిల్లాలో సేకరించబడని కారణంగా, ఈ జిల్లాలో రైలు మార్గము పనులు నత్తనడకన కొనసాగుతున్నవి. దశాబ్దాలుగా దగాపడ్డ మెట్ట ప్రాంత ప్రజల పట్ల పాలకుల వివక్షకు, నిర్లక్ష్య వైఖరికి నిలువెత్తు నిదర్శనం ఇది. ఈ రైల్వే పనులు సకాలంలో జరగాలని గత సంవత్సరం ఆత్మకూరు జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆమరణ నిరాహార దీక్ష చేసిన విషయము అందరికీ విధితమే. ఆమరణ నిరాహార దీక్ష విరమింప చేసే సమయములో, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఈ రైల్వే నిర్మాణం సకాలంలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చి ఉన్నారు.

## రోడ్ మ్యాప్ ని రిలీజ్ చేసిన హరిశ్ కుమార్ శ్రీకాంత్

విశాఖపట్నం, (జనస్వరం) : కొన్ని రోజులుగా జీడి రైతులు, కార్మికులు, కౌలు రైతులు, రైతు కూలీల వ్యాపారస్తులతో కలుస్తూ వారి ఒక్క సమస్యలు సూచనలు తీసుకుంటూ జనసేన పార్టీ నాయకులు 18 పేజీలు జీడి పరిశ్రమ అభివృద్ధి రోడ్ మ్యాప్ తయారు చేసి మొదట కాపీ ఉద్దాన ప్రాంత రైతుతో మీడియా సమక్షంలో రిలీజ్ చేసారు. తర్వాత జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ బి లతాకర్‌కు మొదటి కాపీ అందజేసారు. ఆయన మాట్లాడుతూ పరిశ్రమ బాగోవడం అంటే పండించే రైతు నుంచి ప్రాసెసింగ్ చేసే వ్యాపారస్థులు, కార్మికులు ప్రతి ఒక్కరు భాగమవ్వాలని పవన్ కళ్యాణ్ గారు ఉద్దానం ప్రాంతం వచ్చినప్పుడు ఇక్కడ క్యాషూ బోర్డు పెట్టాలి అన్న డిమాండ్ మొదటి అంశంగా చేర్చి, రెండవ అంశంగా పలాస కేంద్రంగ జీడి పరిశోధనా కేంద్రం, రైతులుకి దిగుబడి నిల్వ ఉంచడానికి వ్యవసాయ గొడౌన్స్, వ్యాపారస్థుల మార్కెట్ పెంపొందించుటకు కేంద్రం నుంచి ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ బ్రాంచ్ పలాసలో స్థాపించాలన్నారు. చిన్న కారు/ రైతు కార్మికులకు ప్రభుత్వ భూమిలో జీడి సాగు చేసుకునే సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం మోడల్ క్యాషూ ఫ్యాక్టరీస్ స్థాపన వంటివి ప్రాథమిక డిమాండ్లుగా, ఇన్పుట్ సబ్సిడీ, పంట పెట్టుబడి రుణాలు, క్యాషూ సీడింగ్, ఇంటెర్క్రోప్పింగ్, ఉచిత పెస్టిసైడ్స్, కార్మికుల ఈ.స్.ఐ, పి.ఫ్, స్కిల్ ట్రైనింగ్ మరిన్ని అంశాలు ద్వితీయ డిమాండ్లుగా చెర్చారు. ధర స్థిరత్వం, గ్రేడింగ్ సామర్థ్యం, సేంద్రియ వ్యవసాయం, టెక్నాలజీ ట్రాన్స్ఫర్లు, అధిక రాబడి వచ్చే మార్గాల పై అధ్యయాలు చేయాలన్నారు.